సంపూర్ణ ఆరోగ్యం పొందండి

... డా. రాయ్ గుప్త లోషనుల నివారణ్యాలయం. గాంధీనగరం విజయవాడ-3 ఫోన్ : 74658
సంప్రతింపు వేళలు : ఉ. 8 నుంచి రాత్రి 0.30 వరకు
(ఆదివారమునూ ఆనుమతి వినియోగము)

ఉదయం
304424
విజయవాడ
బుధవారం
6-3-74
THE ANDHRA PATRIKA
Regd. H/VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటము 60
సంచిక : 327
పుటలు : 4
వెల : 18 పైసలు



మహారాష్ట్రలో మైనారిటీలరక్షణకు నాయక్ హామీ: లోక్ సభలో దేశీయాంగమంత్రిప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5 : మహారాష్ట్రలోని భాషా విషయక అల్పసంఖ్యాకుల రక్షణకు రాష్ట్రప్రభుత్వం శక్తివంతమైన చర్యలు గైకొంటున్నదని దేశీయాంగమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్ నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రభృతుల సావధాన తీర్మానానికి బదులు చెబుతూ, బొంబాయిలో శివసేన యిటీవల సాగించిన కార్యకలాపాలు ప్రభుత్వానికి "తీవ్ర ఆందోళన" కలిగించాయని ఆయన అన్నారు. రాష్ట్రప్రభుత్వపు శక్తివంతమైన చర్యలు కొనసాగడంతో భాషా విషయక అల్పసంఖ్యాకులు భయం గాని బెదరింపుల బెదరగాని లేకుండా తమ మామూలు కార్యకలాపాలు కొనసాగించుటకు గలుగుతారని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భాషాపరమైన అల్పసంఖ్యాకుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని శ్రీ దీక్షిత్ అన్నారు.

సావధాన తీర్మానం చేపట్టబడుతున్నప్పుడు కొందరు మహారాష్ట్ర సభ్యులు దక్షిణాది రాష్ట్రాల సభ్యులు మరి నలుగురు సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నిస్తూ దానికి అడ్డు తగిలారు.

ఈ సమస్యపై లోక్‌సభలో చర్చ జరగడం వల్ల రాష్ట్రంలోని అల్పసంఖ్యాకవర్గాల్లో భద్రతలేమి భావం పెరిగి, పరిస్థితి కీలకమైనదేమో పరిశీలించాలంటూ సయాజీరావు గైక్వాడ్ నాయకుడు శ్రీ జె. బి. దోష్ ప్రస్తావించిన ధర్మసందేహాన్ని సభాపతి త్రోసిపుచ్చారు.

అల్పసంఖ్యాకవర్గాల హక్కుల పరిరక్షణ కేంద్రం భాధ్యత అని శ్రీ ఇంద్రజిత్‌గుప్త (సి. పి. ఐ) అన్నారు.

అస్సాంలో భాషా విషయక అల్లర్లవంటి వాటిని సభలో చర్చించిన సాంప్రదాయం తప్పుదారి అయిన పేర్కొన్నారు.

సభ సక్రమమేనని సభాపతి చెప్పారు.

శ్రీ దీక్షిత్ తమ ప్రకటనలో మహారాష్ట్ర ప్రభుత్వం గైకొన్న చర్యలను వివరించారు. ప్రధాని, తాను ఎప్పటికప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి విషయాలు తెలుసుకుంటూనే ఉన్నామనిఆయన చెప్పారు. భాషా విషయిక అల్పసంఖ్యాక వర్గాలవారు తమకు భద్రతలేదని భావిస్తున్నచోట్ల ప్రత్యేకంగా పోలీసు గస్తీని ముఖ్యమంత్రి ఏర్పాటుచేశారని సబర్బన్ రైళ్లలో బందోబస్తును పటిష్టం చేశారని ఆయన అన్నారు. అల్పసంఖ్యాకవర్గాల భద్రతనుసడలించడానికి బృహత్‌బొంబాయి కార్పొరేషన్‌లో ఎన్నికలు జరిపిస్తాం బడింది అయిన అన్నారు.

అల్పసంఖ్యాకవర్గాలవారికి అన్యాయంజరిగితే మహారాష్ట్రలో ముఖ్యమంత్రితో సభకు పిలిపించి ప్రశ్నించాలని శ్రీ దోష్ అన్నారు. శ్రీ రాజా కులకర్ణి (కాం) మాట్లాడుతూ సభలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే పరిస్థితి దిగజారిపోవచ్చునని చెప్పారు. మంత్రి ప్రకటన అనంతరం ఈ విషయంపై చర్చను కొనసాగించవలదని ముగ్గురు రాష్ట్రకు చెందిన మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎన్. ఎ. కాదర్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ మాట్లాడుతూ సభలో చర్చనుఫలితంగా మరింత విద్వేషం ఉత్పన్నం కావాలని తానూ, తనతోపాటు తీర్మానం ప్రతిపాదించినవారు కోరడంలేదని అన్నారు. సభ్యులు ఏకస్వరంతో అల్పసంఖ్యాకవర్గాలకు ఏర్పడిన ప్రమాదాన్ని ఎదిరించకపోతే భారత్ అంతా ఒకటేనని ఎలా ఎప్పుడుగుర్తుంచుకోగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ప్రాంతానికి ప్రాంతానికి మధ్య పోరాటం జరుగుతుందని, సమైక్యదేశం భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వరంగం సంస్థల, ఉద్యోగాలలో 90 శాతం ఉద్యోగాలకు స్థానికులను తీసుకోవాలని జారీ చేసినట్లు చెప్పబడుతున్న సర్క్యులర్‌ను రద్దుచేయడం ఉపసంహరించాలని, బొంబాయిలోని కేంద్రప్రభుత్వ కార్యాలయాల అధిపతులు, జాతీయ బ్యాంకుల అధిపతులు స్థానికులను మాత్రమే చేర్చుకోవాలన్న బెదరింపులకు లోనవుతున్నారన్న ఫిర్యాదులను పరిశీలించాలని శ్రీ గోపాలన్ కోరారు.

శ్రీ దీక్షిత్ సమాధానమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వము ఎలాంటి మినహాయింపులు లేకుండా భాషా విషయిక అల్పసంఖ్యాకులకు రక్షణ నిస్తుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి యిచ్చిన హామీలను అమోదించవలసిందని సభ్యులను కోరారు. శ్రీ నాయక్ నోటి ఉరియం తమను కలుసుకుని ఈ హామీలను పునరుద్ఘాటించారని ఆయన తెలిపారు.

శివసేనను అణచివేయడానికి గైకొన బడిన చర్యలు తప్పనిసరికి ఫలితాన్నిస్తాయని భావించడానికి వీలులేదని ఆయన అన్నారు. శివసేన, బీహార్, తమిళనాడులో గల ఇలాంటి సంస్థల పట్టిక దోరణిగల పాసిస్ట్ సంస్థలని ఆయన అభివర్ణించారు.

అయితే దిగువ తరగతి ఉద్యోగాలను కూడా ఆందరికీ యివ్వాలన్న శ్రీగోపాలన్ సూత్రాన్ని ఆయన అంగీకరించలేదు. స్థానికప్రజల భాష మాట్లాడేవారు లేదా కన్నడ సంఘర్షణ రాష్ట్రాలు స్థానికులుగా ఉన్నవారికి ప్రాముఖ్యం ఇవ్వాలని బాధితులు సమయోక్య మండలి అధిపతియైన ఉన్నదని ఆయన చెప్పారు.

శ్రీ సి. కె. చంద్రప్పన్ (సి. పి. ఐ.) మాట్లాడుతూ, శ్రీ దీక్షిత్ దాదాపుగా అపోహ కలిగించే ప్రకటన చేశారని అన్నారు. రాష్ట్ర

(మిగతా 2 వ పేజీలో)



యు. పి. లో 11 మందితో బహుగుణ నాయకత్వాన కాంగ్రెస్ మంత్రివర్గం

లక్నో, మార్చి 5 : ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయకుడుగా శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు తిరిగి ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు.

శ్రీ బహుగుణ పేరును శ్రీ బలిదేవ్‌సింగ్ ఆర్య ప్రతిపాదించగా, శ్రీ త్రివేణీసింగ్ బలపరచారు.

కొత్తగా ఎన్నికయిన ఈ శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశానికి వి. ఎ. సి. పి. పరిశీలకురాలిగా శ్రీమతి మదనలంచంద్రశేఖర్, కాంగ్రెసు కార్యదర్శి శ్రీచంద్రజిత్ యాదవ్, కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ బి. పి. మౌర్య పార్లమెంటరీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ కేదార్‌నాథ్‌సింగ్ హాజరయ్యారు.

యు. పి. కాంగ్రెసు అధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ బ్రజ్‌నాథ్‌కపూర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎన్నిక అనంతరము శ్రీ బహుగుణ రాజభవన్‌కు వెళ్లి ఈ విషయాన్ని గవర్నరుకు తెలియజేశారు.

ముగ్గురు ఇండిపెండెంట్ సభ్యులు కాంగ్రెసు పార్టీలో చేరడానికి దరఖాస్తు చేసినట్లు పార్టీ సమావేశంలో ప్రకటించారు ఈ విషయంపై కాంగ్రెసు అధ్యక్షుడు నిర్ణయం తీసుకోగలరని శ్రీ బహుగుణ చెప్పారు.

ఈ ముగ్గురిని చేర్చుకుంటే 425 మంది గల శాసనసభలో కాంగ్రెసుపార్టీ బలం 218కి పెరుగుతుంది.

11 మంది మంత్రులు

శ్రీ బహుగుణ నాయకత్వంలో 11 మంది సభ్యులతో మంత్రివర్గం నేటి మధ్యాహ్నం ప్రమాణస్వీకారం చేసింది. పాత మంత్రివర్గంలోని సీనియర్ సభ్యులందరూ కొత్త మంత్రివర్గంలో ఉంటారు. వీరి పేర్లు : శ్రీయుతులు బహుగుణ, అజిత్ ప్రతాప్‌సింగ్, ఎల్. డి. తివారీ, బలిదేవ్‌సింగ్ ఆర్య, మహమూద్‌అలీఖాన్, రాజిమాంగలి పాండే, రాంజీరాయ్ సహాయక్ లక్ష్మీకాంతర్ యాదవ్, స్వామిప్రసాదిసింగ్, జస్టిస్ హనీఫ్, శ్రీమతి రాజేంద్రకుమారి బాజపాయ్.

ప్రారంభంలో సహాయ మంత్రులుగాని, ఉపమంత్రులుగాని ఉండరు. యీ నెల 18న ప్రారంభమయ్యే శాసనసభ బడ్జెట్ సమావేశం అనంతరం కొంతమంది మంత్రులను, సహాయ, ఉప మంత్రులను నియమించవచ్చు.

— — :o: — —

టయిన్ ఎక్జామినర్ల వేతనాల పెంపు

న్యూఢిల్లీ, మార్చి 5 : టయిన్ ఎక్జామినర్ల వేతనాల స్కేళ్లు 380—460 రూపాయల నుంచి 425—700 రూపాయలకు సవరించినట్లు అఖిలభారత కార్యోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రకటించారు.

రైల్వే బోర్డుకు, గుర్తింపుపొందిన కార్మిక సంఘానికి మధ్య జరిగిన చర్చల ఫలితంగా యీ వేతనాల స్కేళ్లు సవరణ జరిగిందని ఆయన చెప్పారు.

మూడవ వేతన సంఘం సిఫార్సు చేసిన మరి రెండు ఉన్నత వేతనపు స్కేళ్లు, అంటే రు. 550—750, రు. 700—900 కూడా టయిన్ ఎగ్జామినర్లకు ఇవ్వడం జరుగుతుందని ఈ ప్రకటన తెలిసింది.

— — :o: — —

వుండి, మార్చి 5 : ఇక్కడకు 25 కిలోమీటర్ల దూరంలో వున్న సుందర్‌నగర్‌లోని 100 దుకాణాల ఇందిరా మార్కెట్‌ను మొన్న సాయంత్రం 6 వేల మంది గుంపు దగ్ధం చేసినట్టు అధికారవర్గాల్లో వార్తలున్నవి.

రు. 3 కోట్లు విలువగల జనపనార దగ్ధం

ఢాకా, మార్చి 5 : ఇక్కడికి 150 కిలోమీటర్ల దూరంలోని బల్లా పట్టణ సమీపంలో దవుల్‌పూర్ పరిశ్రమికవాడలో జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో సుమారు రు 3కోట్లువిలువగల జనపనార దగ్ధమైంది. 16 గోదాములలోను, రెండు బవులింగ్ ప్రెస్‌లలోను ఈ ప్రమాదం జరిగింది.

1972 నవంబర్‌లో రు. 6 కోట్లు విలువగల జనపనార తగులబడిన తర్వాత ఇంత ఘోర ప్రమాదం జరగలేదు.

బ్రిటన్‌లో లేబర్‌పార్టీ ప్రభుత్వం

లండన్, మార్చి 5: మొన్నటి ఎన్నికలలో సాధారణ సంపాదించిన నిశ్చితపోయిన కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు ఎడ్వర్డ్ హీత్ లిబరల్స్ మద్దతుతో మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నించి విఫలమైన తరువాత, లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ నిన్న రాత్రి బ్రిటిష్ ప్రధానిగా తిరిగి అధికారంలోకి వచ్చారు.

బకింగ్‌హామ్ భవనం వద్ద శ్రీ హీత్ తన రాజీనామా సమర్పించిన తరువాత, కొత్త ప్రభుత్వం ఏర్పాటుచేయవలసిందిగా ఎలిజబెత్ రాణి తనకు పంపిన అహ్వానాన్ని శ్రీ విల్సన్ ఆమోదించారు.

తాను వాస్తవికమైనదిగా భావించినదీ, జాతీయ శ్రేయస్సుకు అనుగుణమైన ప్రతి విధానంలోను తాను కొత్త లేబర్ ప్రభుత్వాన్ని సమర్థించగలనని శ్రీ హీత్ గత రాత్రి బహిరంగంగా ప్రకటించారు.

శ్రీ హీత్ రాజీనామాతో బ్రిటన్‌లో మూడున్నర సంవత్సరాలుగా కొనసాగిన కన్సర్వేటివ్ పాలనకు స్వస్తి చెప్పబడింది.

635 మంది సభ్యులు గల కామన్స్‌సభలో కన్సర్వేటివ్‌లకు 296 స్థానాలు మాత్రం వచ్చాయి. 14 మంది లిబరల్స్ మద్దతు లేకుండా శ్రీ హీత్ ప్రభుత్వాన్ని నిర్వహించే అవకాశం ఏర్పడలేదు. లేబర్‌పార్టీకి అందరికంటే ఎక్కువగా, 301 స్థానాలు లభించాయి.

హీత్‌కు మద్దతు యివ్వడానికి లిబరల్స్ వ్యతిరేకించడంతో, హీత్ అధికారం నుంచి తప్పుకున్నారు.

విల్సన్ మంత్రివర్గం

లండన్, మార్చి 5: బ్రిటిష్ ప్రధాని విధానంలోను తాను కొత్త లేబర్ ప్రభుత్వాన్ని సమర్థించగలనని శ్రీ హీత్ గత రాత్రి బహిరంగంగా ప్రకటించారు.

శ్రీ హీత్ రాజీనామాతో బ్రిటన్‌లో మూడున్నర సంవత్సరాలుగా కొనసాగిన కన్సర్వేటివ్ పాలనకు స్వస్తి చెప్పబడింది.

635 మంది సభ్యులు గల కామన్స్‌సభలో కన్సర్వేటివ్‌లకు 296 స్థానాలు మాత్రం వచ్చాయి. 14 మంది లిబరల్స్ మద్దతు లేకుండా శ్రీ హీత్ ప్రభుత్వాన్ని నిర్వహించే అవకాశం ఏర్పడలేదు. లేబర్‌పార్టీకి అందరికంటే ఎక్కువగా, 301 స్థానాలు లభించాయి.

హీత్‌కు మద్దతు యివ్వడానికి లిబరల్స్ వ్యతిరేకించడంతో, హీత్ అధికారం నుంచి తప్పుకున్నారు.

విల్సన్ మంత్రివర్గం

లండన్, మార్చి 5: బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేడు తన ఉద్యోగమంత్రిగా శ్రీ, డెన్నిస్‌హీలీను, విదేశాంగమంత్రిగా శ్రీ జేమ్స్‌కల్లాగన్‌ను, హోం మంత్రిగా శ్రీ రాయ్‌జెంకిన్స్‌ను, ఉపాధికల్పనశాఖా మంత్రిగా శ్రీ వెడ్జ్‌వుడ్ బెన్‌ను, సంఘిక సర్వీసులమంత్రిగా శ్రీ బార్బరాకాజిల్‌ను, పరిశ్రమలమంత్రిగా శ్రీ అంతోనీబెడ్జ్‌వుడ్‌జెన్‌ను, వాణిజ్యమంత్రిగా శ్రీ పీటర్ షోర్‌ను నియమించారు.

మణిపూర్‌లో ముసలం

ఇంఫాల్, మార్చి 5: మణిపూర్ ముఖ్యమంత్రిగా శ్రీ మహమ్మద్ అలీముద్దీన్, మంత్రివర్గ సభ్యులుగా గవాగిన్ ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని గంటలలో మణిపూర్ రాజకీయాలలో హటాత్తుగా కొత్త పరిణామాలు సంభవించాయి.

అధికారాన్ని చేపట్టిన నమ్మకాన్ని శాసన సభాపక్షం నుంచి తాము వైదొలగుతున్నట్లు మణిపూర్ హిల్‌యూనియన్ వారు ప్రకటించారు. దాని నాయకుడు శ్రీ షయిజా విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ శ్రీ అలీముద్దీన్ వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఈ యూనియన్ సభ్యులు 13 మంది తాము కాంగ్రెస్—సి. పి. ఐ. తో కలిసి పని చేయడానికి విల్లుంచుకున్నట్లు శ్రీ షయిజా ప్రకటించారు. తమ నిర్ణయాన్ని గవర్నర్‌కు తెలియజేశామన్నారు. కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకరణ సందర్భంలో శ్రీ షయిజా హాజరు కాలేదు. అధికార ప్రమాణస్వీకరణోత్సవానికి రాజభవనానికు వెళ్లిన తమ సభ్యులు అందుగురిని అధికారాన్ని చేపట్టిన మణిపూర్ పీపుల్స్‌పార్టీ బలవంతంగా అక్కడకు చేర్పించినట్లు ఆరోపించారు.

60 మంది గల మణిపూర్ శాసనసభలో పార్టీల బలాబలాలు ఇవి— కాంగ్రెస్ ఐకి ఇండిపెండెంటుతో సహా 14, సి. పి. ఐ. 6, మణిపూర్ హిల్ యూనియన్, ఐకి ఇండిపెండెంటుతో సహా 12, మణిపూర్ పీపుల్స్ పార్టీ, ముగ్గురు ఇండిపెండెంట్లతో సహా 23, పోషలిస్టు పార్టీ 2, కె. ఎన్. ఎ. పార్టీ 2.

ఇంఫాల్, మార్చి 5 : మణిపూర్‌లో నిన్న రాత్రి అలీముద్దీన్ మంత్రివర్గం ఏర్పడింది. ముఖ్యమంత్రిగా శ్రీ అలీముద్దీన్, కాబినెట్ మంత్రిగా శ్రీ ఎన్. గౌవాగిన్ మేఘ గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ అలీముద్దీన్ మణిపూర్ పీపుల్స్ పార్టీ నాయకుడు, శ్రీ గౌవాగిన్ మణిపూర్‌పీపుల్స్ యూనియన్ ఉపనాయకుడు. ఈరెండుపార్టీలు సమైక్య శాసన సభ పార్టీగా ఏర్పడ్డాయి. మంత్రివర్గ విస్తరణ త్వరలో జరగవచ్చు.

శాసన సభ పార్టీ ఉపనాయకుడు శ్రీషయిజా నిన్నరాత్రి ప్రమాణ స్వీకారం చేయకపోవడం రాజకీయ వర్గాలకు ఆశ్చర్యం కలిగించింది. ఆయన మంత్రివర్గ ప్రమాణ స్వీకార సభకు కూడా హాజరుకాలేదు. అయితే ఈ విషయంలో తీవ్రమైనదేమీ లేదని శాసనసభ పార్టీ వర్గాలు అన్నారు.

— — :o: — —

బెంగుళూరు—మద్రాసు మెయిల్‌లో దొంగతనం

మద్రాస్, మార్చి 5 : బెంగుళూరు—మద్రాసు మెయిల్‌లో మొదటి తరగతి పెట్టెలో ప్రయాణం చేస్తున్న డాక్టర్ గంగుళీ, శ్రీమతి మైత్రేయీగంగుళీ దంపతులపై మొన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కొందరు దాడి జరిపినట్లు దక్షిణ రైల్వే పత్రికా ప్రకటన తెలియజేసింది.

రైలు కట్పాడి చేరుకున్నప్పుడు, ఈదంపతులు గాయపడి ఉండడం చూసి వెళ్లారు. ఆసుపత్రిలో చేర్చారు. కట్పాడి పెద్ద ఆసుపత్రిలో తొలగించారు. రైలు వందనిమిషాలు ఆలస్యంగా వెళ్లింది.

గంగుళీ తనతోపాటు తీసుకువెళుతున్న 3 వేల రూపాయలను దుండగులు అపహరించినట్లు తెలుస్తున్నది. అదే పెట్టెలో ప్రయాణంచేసిన మరి యిద్దరు వ్యక్తులకు కూడా పోలీసులు గాలిస్తున్నారు.

మెడికల్ సర్వీసుల డైరెక్టరు బొమ్మ దగ్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : సమ్మెచేస్తున్న జూనియర్ డాక్టర్లు న్యాయమైన తమకు రెగ్యులర్ విషయంలో మెడికల్ సర్వీసుల డైరెక్టరు వైఖరికి నిరసనగా, ఆదివారం ఆఫీసు ఎదుట ఆయన గడ్డిబొమ్మను నేడు దగ్ధం చేశారు.

డాక్టర్ల సమ్మె ప్రారంభానికి నేటికి పదకొండు రోజులు.

ఇ. ఎం. ఎ. హాలులో నేడు జరిగిన సర్వసభ్య సమావేశంలో తమకు రెగ్యులర్ డైరెక్టరు వైఖరికి నిరసనగా, ఆదివారం ఆఫీసు ఎదుట,

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామసం. ఫాల్గుణ. శుక్ల యోగాః
1974వ సం. మార్చి 6 బుధవారం
బుధ: శు. త్రయోదశీ: రా. 9.36, అశ్వి: రా. 12.30, వర్జ్యం: సా. 2.24 మొదలు 3.51 వరకు.
1974 వ సం. మార్చి 7 గురువారం.
గురు: శు. చతుర్దశి: సా. 6.30, మఘ: రా. 10.10. వర్జ్యం: వ. 11.19 మొదలు 12.46 వరకు. తె. 5.27 మొదలు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మమని చెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామసం. ఫాల్గుణ. త్రయోదశి:
బుధవారం

ఒరిస్సా మంత్రివర్గం

—:o:—

147 మంది సభ్యులు కల ఒరిస్సా శాసనసభలో కాంగ్రెసు పార్టీకి మెజారిటీ లేకపోయినా ఇతర రాజకీయ పక్షాల సహాయంతో ప్రభుత్వం నిర్మించటానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. భారతకమ్యూనిస్టుపార్టీకి ఈసారి ఎన్నికలలో ఏడుసీట్లు వచ్చాయి. కాంగ్రెసుపార్టీ వీరితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పరచుకొనగలదని కొందరు ఎదురుచూశారు. సోమవారంనాడు భువనేశ్వర్‌లో శ్రీ భూపేష్‌గుప్తా పత్రికా విలేఖరు న్నాయి.

ప్రైవేట్ రేడియో కేంద్రం నడిపే హక్కు: పౌరునకు కలదని ఢిల్లీ హైకోర్టులో రిట్

న్యూఢిల్లీ, మార్చి 5 : స్వతంత్రంగా ఒక రేడియో కేంద్రాన్ని నడుపుకునే హక్కు పౌరునికి కలదని పేర్కొంటూ దాఖలు చేయబడిన ఒక రిట్ దరఖాస్తును ఢిల్లీ హైకోర్టు నేడు విచారణకు స్వీకరించింది.

రేడియో ప్రసారాలు చేసే హక్కు రాజ్యాంగం తనకు యిచ్చిన వాక్స్వాతంత్ర్యంలో భాగమని దరఖాస్తుదారు శ్రీ పి. ఎల్. లఖన్‌పాల్ తెలిపారు.

వాక్స్వాతంత్ర్యం రేడియో, టెలివిజన్ ప్రసారాలకు, మాస్ కోర్టులకు చలనచిత్రాలకు కూడా వర్తిస్తుందని దరఖాస్తుదారుని న్యాయవాది పి. పి. ఎన్. లేఖి వాదిస్తూ తమ వాదానికి మద్దతుగా అమెరికా సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకించారు.

కేంద్రప్రభుత్వ సొలిసిటర్ జనరల్ ఈ వాదాన్ని వ్యతిరేకించారు.

న్యాయమూర్తులు శ్రీ ఎన్. ఎస్. ఖండేకర్, శ్రీ హెచ్. ఎల్. ఆనంద్ దరఖాస్తును విచారణకు స్వీకరించారు.

దరఖాస్తుదారుడు ఒక ప్రైవేట్ రేడియో కేంద్రాన్ని నడుపుకోవేందుకు ఒక రిట్ ద్వారా లైసెన్సు పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వము అందుకు లైసెన్సు నిరాకరించింది.

ప్రభుత్వము యీ రిట్ దరఖాస్తును వ్యతిరేకిస్తూ రేడియో తరంగాలను నెలకొల్పి, నిర్వహించే ప్రత్యేక హక్కు కేంద్రప్రభుత్వానికి మాత్రమే ఉన్నదని, లైసెన్సు మంజూరు చేయడానికి తిరస్కరించడం దరఖాస్తుదారునికి గల వాక్స్వాతంత్ర్యాన్ని భంగపరచినట్లు కాదని వాదించింది.

రేడియో కేంద్రాన్ని నెలకొల్పే హక్కు దరఖాస్తుదారునికి లేదని భారత సొలిసిటర్ జనరల్ కోర్టువారికి మనవి చేశారు.

దరఖాస్తుదారుని న్యాయవాది ప్రభుత్వ వాదాన్ని ఖండిస్తూ లైసెన్సు కోసమని దరఖాస్తుదారుడు పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించడంలో ప్రభుత్వము చట్ట విరుద్ధంగాను, రాజ్యాంగవిరుద్ధంగాను వ్యవహరించిందని అన్నారు.

నాయక్ హామీ

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం దక్షిణాదివారికి రక్షణ కల్పిస్తుందని తమకు నమ్మకం కుదరటం లేదని, హిందీ మాట్లాడేవారికి కూడా బొంబాయిలో రక్షణ లేదని ఆయన చెప్పారు. మహారాష్ట్రలో ప్రజాస్వామిక, శ్రామిక వర్గ ఉద్యమాలకు వ్యతిరేకంగా శివసేన బుద్ధిపూర్వకంగా సృష్టించబడిందని, నిరుద్యోగులయిన మహారాష్ట్ర యువకుల దృష్టిని నిరుద్యోగ సమస్యనుంచి మళ్లించే విధంగా వారి నిస్పృహను ఈ సంస్థ వాడుకొంటున్నదని ఆయన విమర్శించారు.

"ఈ విషపు నొక్కను మన జాతీయ జీవితం నుంచి తొలగించి వేయాలని" ఆయన అన్నారు.

శివసేన అధిపతి శ్రీ బాల్‌ఠాకర్ అదే తాన్ని రాష్ట్రప్రభుత్వం శిరసావహించి సంస్థల్లో 80 శాతం ఉద్యోగాలను మరాఠీ మాట్లాడే స్థానికులకు ప్రత్యేకించాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గట్టిగా చెప్పారు.

అఖిలపక్ష పార్లమెంటరీ సంఘం బొంబాయిలో పరిస్థితిని పరిశీలించాలని ఆయన కోరారు.

శ్రీ దీక్షిత్ జవాబిస్తూ, రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన ఆ ఉత్తర్వు మహారాష్ట్రేతరులకు ఉద్యోగావ్యవకాశాలు లేవని, స్థానికులకు వివాదము, స్థానిక భాష మాట్లాడే శక్తి ఉండాలని మాత్రమే కోరిందని అన్నారు. పార్లమెంటరీ సంఘం వల్ల ద్వేషాలు పెరుగుతాయంటూ దానిని ఏర్పాటుచేయడానికి ఆయన నిరాకరించారు. హిందీ మాట్లాడేవారు చాలామంది బొంబాయిలో ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన అన్నారు.

శివసేనను నిషేధించాలని శ్రీ డి. సి. గోస్వామి (కాం.) కోరారు.

జోషీయాంగ మంత్రి సమాధానమిస్తూ, ఆలాంటి సంస్థలను నిషేధించటం గురించి ప్రభుత్వము ఆలోచించదని కాని అలాంటి చర్య అజ్ఞాత కార్యకలాపాలకు దారితీయవచ్చునని భావించిందని చెప్పారు.

వెండి, బంగారం ధరలు

మార్చి 5

బొంబాయి మార్కెట్

వెండి రెడి	రు.	1285—00
బంగారం	రు.	490—00

కలకత్తా మార్కెట్

వెండి రెడి	రు.	1250—00

హైదరాబాదు మార్కెట్

వెండి 1 కిలో	రు.	1260—00
" 10 గ్రాములు	రు.	12—80

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపు : మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 5 : పార్లమెంటు వారాంతపు సెలవు సమయంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచడం ద్వారా పెట్రోలియం, రసాయనాల శాఖామంత్రి సభాహక్కులను ఉల్లంఘించారని రాజ్యసభలో నిన్న ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బారువా దీనిపై సభలో ఒకప్రకటన చేస్తూ దిగుమతి చేసుకుంటున్న క్రూడాయిలు ధరలతో పెట్రోలియం ఉత్పత్తుల ధరలను ఎప్పటికప్పుడు సరితూగే విధంగా ఉంచవలసి ఉన్నదని, అందువేత పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచడం అనివార్యమయిందని చెప్పారు.

నిమూవాల ఇంధనం చమురు, ఫర్నేస్ చమురు, లూబ్రికేట్ చమురు మొదలయిన వాటిధరలను బాగా పెంచడంద్వారా కిరసనాయిలు వంటగ్యాసు హైస్పీడ్ డీసెల్ చమురు మొదలయిన వాటి ధరల పెరుగుదలను కనీస స్థాయిలో ఉంచడానికి ప్రభుత్వం ప్రయత్నించినదని ఆయన తెలిపారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరలనువెనువెంటనే బడ్జెట్‌తో ముడి పెట్టడం జరుగలేదని, ఇది పార్లమెంటు ఆమోదిత విధానమని ఆయన అన్నారు. శాంతిలాల్ సంఘం నివేదిక ప్రకారం పెట్రోలియం ఉత్పత్తుల ధరలుకూడాయిలు ధరలను బట్టి ఉంటాయని ఈ ప్రతిపాదికపైనవే పార్లమెంటు సమావేశం జరగని సమయంలో ధరల పెరుగుదలను ప్రకటించడం జరిగిందని అయిన చెప్పారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంచాలన్న నిర్ణయాన్ని మార్చి 1వ తేదీ రాత్రి 7 గంటల ప్రాంతంలో మంత్రివర్గం సమావేశానంతరం తీసుకున్నామని, అర్ధరాత్రితో ఈ పెరుగుదలను ప్రకటించామని ఆయన తెలిపారు. ఆ సమయంకాలమే ఈ ప్రకటన జరిగి ఉన్నట్లయితే దిల్లీలో వ్యవహారాలలో తీవ్రమయిన పరిస్థితి ఏర్పడి ఉండేదన్నారు.

బడ్జెట్‌కు ముందే జేబులంటలా పెరగనున్న పెట్రోలియం ఉత్పత్తులు అక్రమంగా నిల్వ చేయబడినట్లు వార్తలు అందాయన్నారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచుతున్నట్లు శ్రీ బారువా మార్చి 1న తనకు లేఖ వ్రాశారని సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్ ధిల్లాన్ సభ్యులకు తెలిపారు. మార్చి 2, తేదీలు సెలవు దినాలయినందువల్ల మార్చి 4న సభ తిరిగి సమావేశమయినప్పుడు ఆ విషయం గురించిసభలో ప్రకటించగలనని కూడా శ్రీ బారువా వ్రాశారని అధ్యక్షుడు అన్నారు.

విజయవాడ - మద్రాసు రైల్వే విద్యుదీకరణ: చీఫ్ ఇంజనీర్ వివరణ

విజయవాడ, మార్చి 5: విజయవాడ—మద్రాసుల ఎలక్ట్రిక్ రైలు మార్గం విద్యుదీకరణ పథకంలో ప్రాథమిక కార్యక్రమాలు పేర్కొనదగినంతగా పురోగమించినవని ఈ పథకం చీఫ్ ఇంజనీరు శ్రీ నందకిశోర్ నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

ఈ పథకం నిర్వహణ సంస్థ 1972 లో ఏర్పాటు అయింది.

ఈ పథకానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల ఆమలుకు కలకత్తా, మద్రాసు, బొంబాయిలకు చెందిన మూడు కంపెనీలకు పెద్ద కాంట్రాక్టులు ఇవ్వబడినవని, ఒక్కొక్క కాంట్రాక్టు మూడు కోట్ల రూపాయలని ఆయన తెలిపారు.

విజయవాడ వద్ద విద్యుత్ లోకోషెడ్డు నిర్మాణంలో నుట్టి పని దాదాపు పూర్తి అయింది.

ఈ పథకం మూడు సంవత్సరాలలో పూర్తి కాగలదని ఆంచనా. దీనివల్ల రెండు వేల మందికి పని లభిస్తుంది.

ఈ పథకం పూర్తి కావడానికి రు. 50 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

ఎస్సో వాటాల వ్యవహారం

న్యూఢిల్లీ, మార్చి 5 : భారతలోని 'ఎస్సో' కంపెనీలో వాటాల కొనుగోలుకు రు. 2.59 కోట్లు కేటాయించబడింది. ఇది రు. 18 కోట్ల ప్యాకేజీ పథకంలో భాగమని నిన్న లోక్‌సభలో పెట్రోలియం రసాయనాల శాఖామంత్రి శ్రీ డి. కె. బారువా దీనికి సంబంధించిన బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

'ఎస్సో'లో 74 శాతం ఈక్విటీ వాటాలను ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సూత్రం బర్మా షెల్, కాల్టెక్స్ కంపెనీలకు కూడా వర్తిస్తుందని ఆయన అన్నారు.

'ఆయిల్ ఇండియా' కంపెనీలో మెజారిటీ వాటాలు తీసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి కలదన్నారు.

'ఎస్సో'కు చెల్లిస్తున్న డబ్బు చాలా ఎక్కువగా వున్నదని పలువురు సభ్యులు అన్నారు. అసలు డబ్బు చెల్లించరాదని కొందరు సూచించారు.

శీఘ్రపరిహారం చెల్లించకుండా కంపెనీలను జాతీయం చేసే విధానం అంగీకృతమైనదని మంత్రి పేర్కొన్నారు.

గత ఏడేళ్లుగా 'ఎస్సో' కంపెనీనుంచి ముడి నూనెను మనం మార్కెట్‌లోని ధరకంటే తక్కువ ధరకు మనం తీసుకుంటున్నామని అయినప్పటికీ చమురు పరిస్థితి క్లిష్టంగా వున్నందున మనం జాగ్రత్తగానే వ్యవహరించవలసి వున్నదని శ్రీ బారువా చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షునితో ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 5: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగంగారావు నిన్న ఇక్కడకు వచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మను ఆయన కలుసుకున్నారు.

రాష్ట్రంనుంచి రాజ్యసభకు ఒరిగే రెండు వార్షిక స్థానాలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాలను ఖరారు చేయడానికి శ్రీ వెంగళరావు ఇక్కడకు వచ్చారు.

పుదుచ్చేరి శాసనసభలో ప్రతిపక్షంగా కాంగ్రెసు

న్యూఢిల్లీ, మార్చి 5: కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ నిన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ పుదుచ్చేరి శాసన సభలో 'కాంగ్రెస్, సంస్థా కాంగ్రెస్ బాధ్యతాయుతమయిన నిర్మాణాత్మక మయిన ప్రతిపక్షంగా వ్యవహరించగలవని చెప్పారు.

పుదుచ్చేరిలో అన్నా డి. ఎం. కె. ప్రభుత్వం ఏర్పడితే దాని పట్ల కాంగ్రెస్ ఎలాంటి వైఖరిని అనుసరిస్తుందని అడుగగా, అన్నా డి. ఎం. కె. ప్రభుత్వం మంచి నిష్కంటకమయిన పరిపాలనను అందించాలని తాను ఆకాంక్షిస్తున్నానని ప్రతిపక్షంగా వారికి తమ సహకారం వుంటుందని డాక్టర్ శర్మ సమాధానమిచ్చారు.

రాష్ట్రాలకు కిరసనాయిలు కోటాలో కోత

న్యూఢిల్లీ, మార్చి 5 :

సెల్ చమురును మరింతగా అభివృద్ధిచేసే ఉద్దేశంతో ఈ నెలలో రాష్ట్రాలకు కిరసనాయిల్ కోటాలో 15 శాతం కోత విధిస్తున్నట్లు శ్రీ బారువా నిన్న రాజ్యసభలో ప్రకటించారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో కిరసనాయిలు ఉత్పత్తిని తగ్గించడం జరిగిందని అన్నారు. అయితే దేశంలో వంట గ్యాసుకు ఏ కొరతా కలగలేదని ఆయన స్పష్టం చేశారు.

కాకినాడలో దేశంలోకెల్లా పెద్ద ఎరువుల కర్మాగారం

హైదరాబాదు, మార్చి 5 : కాకినాడలో నిర్మించ తలపెట్టిన ఎరువుల ఫ్యాక్టరీ భారతీలోని ఎరువుల ఫ్యాక్టరీలలో కెల్లా పెద్దదని షావాలెస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. డబ్ల్యు. బి. హేవార్డ్ నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు. నాగార్జునసాగర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అనే పేరుగల సంస్థ ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తుంది.

దీని నిర్మాణానికి షావాలెస్ కంపెనీ సహాయం పడుతున్నది.

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ నాలుగేళ్లలో ఉత్పత్తి ప్రారంభించగలదని రోజుకు 9 వందల టన్నుల అమోనియా, 1300 టన్నుల యూరియా, 1250 టన్నుల మిశ్రమ ఎరువులు ఉత్పత్తి కాగలవని హేవార్డ్ చెప్పారు.

దీని నిర్మాణ వ్యయం రు 85 కోట్లు అవుతుందని లోగడ అంచనా వేశారు. కాని ఇప్పటి అంచనాలనుబట్టి రు 125 కోట్లు రావచ్చునని ఇది పూర్తి అయ్యే నాటికి 130 కోట్లకు కూడా ఖర్చుకావగలవని ఆయన అన్నారు.

ఈ ఫ్యాక్టరికి సంబంధించిన యంత్రాలలో 60 శాతం భారత్‌లో తయారవుతవని విదేశీ సాంకేతిక నిపుణుల సహాయం పరిమితంగానే ఉంటుందని శ్రీ హేవార్డ్ తెలిపారు. ఈ ఫ్యాక్టరీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2 వేల ఎకరాలస్థలాన్నిచదివర కేటాయించింది.

యంత్రాల కోసం రు 45 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం అవసరమవుతుంది. ఉత్పత్తిలో సగభాగం ఆంధ్రప్రదేశ్‌లోనే విక్రయించబడుతుంది.

59 మంది గుజరాత్ ఎం.ఎల్.ఎల జీ నామా

అహ్మదాబాద్, మార్చి 5: నేడు గుజరాత్‌లో మరి ఎనిమిది మంది ఎం. ఎల్. ఎ.ల రాజీనామాలను సభాపతి ఆమోదించారు. వీరిలో అర్మురాకాంగ్రెసుపార్టీవారు, ఇద్దరు ఇండిపెండెంట్లున్నారు. దీనితోరాజీనామాలు ఆమోదించబడిన మొత్తం సంఖ్య 59కి చేరిగింది.

కొత్త సిరాత్త.. కొత్త దర్శకుడు

అమెరికాలో భారతీయ విద్యార్థులు నిర్వహిస్తూ, కళాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రముఖ్యం సంపాదించిన వ్యక్తి, సమీర్‌కుమార్ తెలుగులో చిత్ర నిర్మాణానికి ఉపక్రమించారు. తన సంస్థకు శ్రీనివాస ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ అని పేరు పెట్టారు. ఆరంభంలోనే వీరొక మంచి పని చేశారు. తన చిత్రాన్ని ఒక అనుభవించున్న కొత్త దర్శకునికి అప్పగించారు. అతడిపేరు సి. గంగాధర్. వీరికి దర్శకత్వం శాఖలో ఎనిమిదేండ్ల అనుభవం వున్నది. సహకార, సహాయ దర్శకుడుగా బి. ఏ. సుబ్బారావు, సి. ఎస్. రావు, కె. ఎస్. ప్రకాశరావు, వి. మధుసూదనరావుల వద్ద పాఠాలు నేర్చాడు యీ గంగాధర్. వీరి చిత్రంలో శారద, కృష్ణంరాజు ముఖ్య పాత్రలను పోషిస్తారు.

చిరంజీవి సమీర్‌కుమార్ వారి ఎంతో ప్రియుడు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో అత్యుత్తమ శ్రేణిలో డిగ్రీ పొందియున్నారు. ఇటీవల అమెరికాలో హేమమాలిని నృత్య ప్రదర్శన ప్రోగ్రామును ఏర్పాటు చేసినది కూడా యీ [illegible]

దినఫలం

మార్చి 6 1974 బుధవారం
శక సం. 1895 ఫాల్గుణ మాసం 15

మేషం:— మీ కార్యక్రమాల్లో అడ్డుపడి అధికంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

* వృషభం:— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సామాజిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

* మిథునం:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తుంటారు. విద్య పై జ్ఞానికి రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

* కర్కాటకం:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నిరాశ కలక్షేపాల్లో పాల్గొంటారు.

* సింహం:— ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. సామాజిక సమస్యలో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు.

* కన్య:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

* తుల:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. ధైర్యకార్యాలు నెరవేరుతాయి. బంధువులకు సహాయం చేస్తారు.

* వృశ్చికం:— వ్యాపారంలో ఆటంకాల వార్తలను వింటారు. నూతన పనులను తల్పుకోకుంటారు. విలాస వస్తువులు కొంటారు.

* ధనుస్సు:— మీ తాలూకు ఎవరమ్మయే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది.

* మకరం:— అన్ని వ్యవహారాలు ఆనందకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

* కుంభం:— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

* మీనం:— సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసంతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

- మహేష్

భారత్, బల్గేరియాల మధ్య ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలు

న్యూఢిల్లీ, మార్చి 5 : బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకత్ డాలోవ్ మనదేశంలో ప్రస్తుత పర్యటన పూర్తి కాకముందే, భారత, బల్గేరియా దేశాలు ఆర్థిక సహకార ఒప్పందం పైన, దీర్ఘకాల వాణిజ్య ఒప్పందంపైన సంతకాలు చేస్తాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతను, ఆమె మంత్రివర్గ సహచరులతోను 90 నిమిషాలసేపు జరిపిన చర్చల ఫలితంగా శ్రీ డాలోవ్ ఈ విషయాన్ని పత్రికలవారితో చెప్పారు. స్నేహపూర్వకంగాను, చిత్తశుద్ధితోను, అన్ని రంగాలలోను ఆర్థిక సహకారాన్ని అభివృద్ధి చేసేక వాలన్న మహత్తర ఆశయంతోను చర్చలు సాగాయనిఆయన చెప్పారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై ఇరుదేశాల అభిప్రాయాలు ఒకటే అన్నారు. ఆర్థిక సహకారానికి సంబంధించి, దీనివివరాలు ఇంకా మంచి అవకాశాలున్నాయన్నారు.

ఆర్థిక సహకార ఒప్పందంలో సహకారానికి సంబంధించిన నిర్దిష్ట విషయాలు తెలియగలవన్నారు.

భారతదేశం సాధిస్తున్న విజయాలకు తమ దేశం ఎంతో విలువయిస్తున్నదంటూ, భారత మరిన్ని విజయాలను సాధించాలన్నారు.

మాడూరి సమస్య

విధి దివాలు లేవు

(10రూ. లుబహుమతిపొందినలేఖ)

మా గ్రామం మదరాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు కరెంటు వేశారు. ఇళ్లకి దీపాలు ఉన్నాయి. వీధులకి లేవు.

పి. వి. రవికుమార్, సిద్ధిరాజ కండ్రిగ గ్రామం (బాంచిలపేసు), పలమనేరు పురం, చిత్తూరు జిల్లా.

పెనగలూరు సమస్య

ఆరు సంవత్సరాలుగా నడుస్తున్న మా గ్రంథాలయానికి భవనం లేక గుడిసెలో నడుపుతున్నారు.

టి. రాధాకృష్ణారెడ్డి, పెనగలూరు పోస్టు, రాజంపేట తాలూకా, కడప జిల్లా.

శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ వృతి

విజయవాడ, మార్చి 5 : విజయవాడ పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ ప్రమాదంవల్ల నిన్నరాత్రి గుంటూరు జనరల్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 51 సంవత్సరాలు

శ్రీ ఖుద్దూస్‌కు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు.

శ్రీ ఖుద్దూస్ పట్టణంలోని ప్రముఖులలో మెజారిటీ పార్టీకులలో ఒకరు. ఆయన భౌతిక కాయానికి రేపు ఇక్కడ అంత్యక్రియలు జరుగుతాయి.

హైదరాబాద్, మార్చి 5 : విజయవాడ పురపాలకసంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ మృతి పట్ల విజయవాడ శాసనసభ్యులు శ్రీ అనిపూపాటి, శ్రీ డి. రామారావు నేడు తమ సంతాపాన్ని ప్రకటిస్తూ ఖుద్దూస్ "నిజాయితీ గలిగిన విశ్వాస ప్రజా సేవకుడని" అన్నారు.

సత్తైనపల్లి గ్రామ పంచాయతి కార్యాలయము

Roc No. 140/74 Dated 2—3—1974

టెండరు నోటీసు

సత్తైనపల్లి పంచాయితీ పరిధియా పంచాయితి కన్సర్వెన్సీ బండ్లకు తేది 1—4—74 నుండి 31—3—75 వరకు మూడు ఎద్దులుగాని లేక దున్నలుగాని స్వంతం చేయుటకునూ 8—3—74 తేది సోమవారం ఉదయం 10 గంటలకు వీల్డ్ టెండర్లు తీసుకొనబడును.

ఈ పంచాయితీవారి ఆధీనములో నున్న యీ దిగువ ప్రదేశములలో తేది 1—4—74 నుండి31—3—75 వరకు రోజువారి రుసుము వసూలు చేసుకొనే హక్కు తేది18—3—74 తేది సోమవారం ఉదయం 11 గంటలకు పంచాయితి ఆఫీసువద్ద వ్రాతకూటిపై ఆఫీసరుగారిచే గాని వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము జరుపబడును. వేలం షరతులు యితర వివరములు ఆఫీసు పనిదేయు వేళలందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	వేలంపాట వివరములు	చెల్లించవలసిన డబ్బు
1.	మూడు కన్సర్వెన్సీ బండ్లకు ఎద్దులుగాని దున్నలుగాని సమకూర్చుట.	రు. 100 —
2.	రోజువారి కూరగాయలు మరియు పండ్ల మార్కెటు రుసుములు.	రు. 500 —
3.	రోజువారి మాంసము మరియు చేపలు.	రు. 100 —
4.	1వ వార్డులోని జంతువధశాల	రు. 100 —
5.	6వ బ్లాకులోని జంతువధశాల	రు. 100 —
6.	బస్సుస్టాండులో ప్రయివేటు బస్సుల పీజు వసూలు చేసుకొనేహక్కు.	రు. 100 —
7.	పాత వార్తాపత్రికలు.	రు. 100 —
8	కంపోస్టు ఎరువు (ప్లాటులువారీగా)	రు. 100 —

(సం) ఐ. సుబ్బారావు.
కార్యనిర్వహణాధికారి.

ట్రేడ్ మార్కు హెచ్చరిక నోటీసు

FIELD MARSHAL — Fieldmarshal

Regd T M 252071 Regd I. M. 252070

నా క్లయింట్లయిన మెసర్స్ పటేల్ మాను ఫాక్చరర్సు, ఆజీ ఇండిస్టియల్ ఎస్టేటు, పోస్టు బాక్సు నెం 510 రాజకోట 3 వారు 1958, ట్రేడ్ మరియు మర్చెండైజ్ మార్కుల చట్టము ప్రకారము డీసెల్ ఆయిల్ ఇంజనులు మరియు వానికి సంబంధించిన విడి భాగములకు, క్లాస్ 7 లో చేర్చబడినప్రకారము నెం: 224879, 252070, మరియు 252071 లకు పైన తెలుపబడిన "FIELDMARSHAL" నకు సంబంధించిన ట్రేడ్ మార్కులకు స్వంత యజమానులు మరియు రిజిస్టర్డు ప్రొప్రయిటర్లుగా వుంటున్నారు.

ఇటీవల, అధికారము లేనట్టియు, నిజాయితీ లేనట్టియు కొందరు వ్యక్తులు/కొన్ని సరములు నా క్లయింట్లయొక్క హక్కులకు అతిక్రమణ / భంగకరముగా అదేవిధమైన ట్రేడ్ మార్కులతో / సదరు డీసెల్ ఆయిల్ ఇంజనుల పార్టులు తయారు చేయుటకు మరియు విక్రయించుటకు ప్రారంభించినారని నా క్లయింట్ దృష్టికి వచ్చినది.

కాబట్టి యిందువలన నోటీసు యివ్వడమేమనగా మా క్లయింట్లకు చెందిన పై ట్రేడ్ మార్కులు అనధికారముగా వాడబడినవా లేక దానిని పోలినట్టి యితర పైనవి తంత్రముగా యే యితర మార్కులో ఉపయోగించినా లేక అందుకు పోలిన సరుకులకు ఉపయోగించినా, అట్టి చర్య మా క్లయింట్లకు మాత్రమే వ్యతిరేకముగా సంక్రమించిన చట్ట సంబంధమైన హక్కులకు భంగము కలిగించినట్లు కాగలదు. దావున నా క్లయింట్లు, యీ విషయములో వెంటనే పైన తెలిపినట్టి హక్కులకు భంగము కలిగించినవారిపై బరువిడుదు సివిల్ / క్రిమినల్ చర్యలకు వారు బద్ధులు కాగలరనియు, మరియు ఇందుకు సంబంధించిన నష్టములకు మరియు ఖర్చులకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

ఎం. పి. మీర్‌చందాని బి.ఏ.ఎల్.ఎల్.బి.,
అడ్వకేటు, హైకోర్టు అండ్ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు ఏజెంటు.

57, స్నేహ సదన్, కొలాబా పి. ఒ. ఎదురు, బొంబాయి—5. (ఫోన్: 213935)

భారత ప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, 35, వాండీస్ రోడ్, మద్రాస్ 6.

టెండరు నోటీసు

No. CEDI NE 141/73 74 Dt. 27-2 1974

శ్రీహరికోట (ఎయిర్ సూళూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్)లో కింది పనుల చేయుటకు సదరు పనులకు సమానమైన పనులు చేయుటలో అనుభవముగల కంట్రాక్టర్ల నుండి సీలుచేయబడిన టెండర్లు తరువాత సీలువేసిన టెండర్లు దాఖలు చేయకోరబడుచున్నవి.

వరుస నెం.	వివరము	సుమారు విలువ	ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము	టెండరు డాకుమెంటు ఖరీదు
		రు.	రు.	రు.
1.	శ్రీహరికోటలో— III వ ఫేజు— తాత్కాలిక హాస్టల్ కాలనీలో వైట్ వర్కు సర్వీసురోడ్లు (డబ్ల్యు బి ఎం మరియు గ్రావెల్ కారు బాటలు) యేర్పాటు చేయుట.	85,000	2,125	5 + 5.%

ఈ పనికి సంబంధించిన షరతులు మరియు టెండరు డాకుమెంట్లు పైన పేర్కొనబడిన ఆఫీసు నుండి మరియు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, సివిల్ యింజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయమునుండి తేది 6—3—74 నుండి 23—3—74 వరకు ఉదయం 10 గంటల మొదలు సాయంత్రం 4 గంటల వరకు పని దినములలో పనిచేసే పనూ పైన తెలుపబడిన ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచినవారు పైన తెలుపబడిన స్వభావము మరియు పరిమాణములగల పనులు చేయుటకు తమ సిద్ధతను పొందే తేదీ మరియు అర్హతనైజేషన్ సమర్థత తెలుపు నిదర్శనములను తమ టెండరు డాకుమెంటు ఖరీదుకై పంపు దరఖాస్తులతో జతపర్చవలెను.

ఈ టెండర్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, 6వ అంతస్తు, శాస్త్రి భవన్, 35, వాండీస్ రోడ్, మద్రాస్ 6 వారికి తేదీ 25—3—1974 మధ్యాహ్నము 2—30 గంటల వరకు అందుకోబడి, అదేదినము వారి

శ్రీశైల దేవస్థానము

టెండరు నోటీసు

శ్రీశైల దేవస్థానము ట్రాన్సుపోర్టుకు సంబంధించిన టయిరు సైజులు (1) 900×20 (2) 8.25×20 (3) 5.90×15 గల వాటిని రీట్రేడింగ్ మరియు రీక్యాపింగ్ చేయుగల కంపెనీలవార్లు పరిరు. దేవస్థానము ఆఫీసుకు తమ రేట్లు వివరములు సీలువేసిన టెండర్లను పంపవలయును. టెండరు కాలపరిమితి 1—4—74 నుండి రెండు సంవత్సరములు. టెండర్లు చేరవలసిన ఆఖరు తేది 18.3.74 వ తేది మధ్యాహ్నం గం. 1 టెండర్లు 18.3.74 వ తేది మధ్యాహ్నము 3 గంటలకు తెరువబడును. డిపాజిట్టు రూ. 2500 లు. వివరములు కావలసిన దేవస్థానము ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం) కె. శేషారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

పనికిరాని వాహనముల వేలం నోటీసు

సెంట్రల్ స్టోర్స్, బొమ్మూరువద్ద లభించగల ఈ క్రింద పేర్కొన్నపనికిరాని వాహనములను బహిరంగ వేలములో "ఉన్నవి ఉన్నట్లు యథాతథస్థితిలో" విక్రయించెదరు.

పికప్ వ్యాన్	3 నెం
లారీలు :	4 నెం
జీపు :	1 నెం

బొమ్మూరునందలి ఏ. పి. ఎస్. ఇ. బోర్డు సెంట్రల్ స్టోర్సు ఆవరణలో (రాజమండ్రి మజిమాం) తేది 4—4—74న మ. 2 గంటలకు వేలం నిర్వహించెదరు.

ఆసక్తిగల పాటదారులు పై వాహనములను ఏ పని దినాలలోనైనను పని సమయంలో ఆఫీస్టైంటు ఇంజినీర్ సెంట్రల్ స్టోర్సు, బొమ్మూరు వారిని ముందుగా సంప్రదించి అవికి చూసుకొనవచ్చును.

వేలంఅమ్మకమునకు సంబంధించిన పూర్తి షరతులు, నిబంధనలను దరఖాస్తు పెట్టుకొని ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో పొందవచ్చును.

(సం.) ఎం. ఎస్. వరదరాజప్పాచి,
మూవరింగ్ ఇంజినీర్,
అవరేషన్, రాజమండ్రి.

ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం

భారత్, బల్గేరియా ప్రధానుల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 5: భారత్, బల్గేరియా ప్రధానమంత్రులు నిన్న రాత్రి ఇక్కడ అంతర్జాతీయ పరిస్థితిలో వస్తున్న పలు మార్పులు, ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం, కృత్రిమమైన ఆర్థిక తలకు, స్థానిక సంఘర్షణలకు దారి తీస్తున్న కారణాలు గురించి ప్రసంగించారు.

బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకోటోడోర్ గౌరవార్థం శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి విందు చేసిన సందర్భంలో ఇద్దరు నాయకులు ప్రసంగాలు చేశారు.

శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలు తమ ఆర్థికాభివృద్ధికి శాంతికి కృషి చేస్తుండగా, హిందూమహాసముద్రంలో సైనిక స్థావరం నెలకొల్పడానికి లేదా ఈ ప్రాంతానికి పెద్ద యెత్తున అణుధులు తరలించడానికి కొన్ని దేశాలు ప్రయత్నించడం విచారకరమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభం వల్ల బడుగు దేశాలకు గట్టి దెబ్బ తగిలిందని ఆమె అన్నారు.

శ్రీ టొడోరోవ్ మాట్లాడుతూ శాంతి, సదస్సుల ద్వారా సత్వరమే మార్గం సుఖమైనదన్న భావం తమకు లేదని యుద్ధోన్మాదులు, లక్షిప్తిని వినోదకులు అంతర్జాతీయ వాతావరణాన్ని కలుషితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అయితే 'రీకటి మేఘాలు' ప్రగతి వీరికలను ఎదుర్కొని ముందుకు పోతాయని పేర్కొన్నారు.

ఢిల్లీలో శ్రీమతి జైన్ హత్య కేసు

నిందితులపై ఛార్జిషీట్లు దాఖలు

న్యూఢిల్లీ, మార్చి 5: ఢిల్లీలో గతయేడు డిసెంబరు 4 వ తేదీన శ్రీమతి విద్యాజైన్ హత్య జరిగింది. ఈ హత్యకు సంబంధించి నిందితులపై కోర్టులో ఛార్జిషీట్లు దాఖలు చేయబడినవి. నిందితులలో శ్రీమతి జైన్ భర్త ప్రముఖ వైద్య వ్యాధులనిత్యనివుడ ఎం.యు డాక్టర్ ఎన్.సి. జైన్ కూడా వున్నారు.

ఢిల్లీలోని అదనపు సెషన్ జడ్జి ఎదుట మేజిస్ట్రేట్ కోర్టులో ఏడుగురిపై ఛార్జిషీట్లు దాఖలు చేయబడినవి.

మణిపూర్ మంత్రివర్గం: గవర్నర్‌కు విజ్ఞప్తి

ఇంఫాల్, మార్చి 5: మణిపూర్ యునైటెడ్ లెఫ్టిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ మహమ్మద్ అలీముద్దీన్, ఉపనాయకుడు శ్రీ కె. మంబా విన్నభక్కడ గవర్నర్ శ్రీ ఎస్. ఎ. సింగ్‌ను కలుసుకుని రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పాటుకు తమను ఆహ్వానించవలసిందిగా కోరారు. మంత్రివర్గం ప్రమాణస్వీకారం నేడే జరగాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఈ విషయమై కేంద్రంతో సంప్రతిస్తున్నట్లు తెలిసింది.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా పొన్నూరు గ్రామములో వేంచేసియున్న శ్రీకాశీవిశ్వేశ్వరస్వామివారి తాలూకు తూర్పుగా పుదహరించిన గుడి కట్టుబడి పని చేయుటకు తేది 25—3—1974 న సాయంకాలము గం. 4—00 వరకు సీలు చేసిన టెండర్లు కార్యనిర్వాహణాధికారిచే తీసుకొనబడి అదే రోజున సాయంకాలము గం. 5—00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూలు రు. 12.00 చెల్లించి పొందవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పని: శ్రీ విశాలాక్షి అమ్మవారి దేవాలయ నిర్మాణము.

ఎస్టిమేటు మొత్తం రు.36,160—00లు.
దరావత్తు రు. 500—00

ఇట్లు,
ఆర్.వి.ఎస్. భానుభూపాల్,
వంశపారంపర్య ధర్మకర్త.

విశాఖపట్నం పోర్టుట్రస్టు

బాటర్ హార్బర్ ప్రాజెక్టు

టెండరునోటీసు నెం CE(P)/9/74

"కస్టమ్స్ బ్యాటరీ యేరియాలో కాలువను మళ్ళింపు" పనికి అనుభవం కల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

అంచనా విలువ రు. 49200/—

టెండరు ఫారములు, స్పెసిఫికేషనులను సెట్టు ఒకటికి రు. 10 వంతున చెల్లించి పని రోజులలోనైనను ఉ. 9. 30నుండి సా. 4.30 గంటలలోపు 18—3—1974 వరకు చీఫ్ ఇంజినీర్‌వారి ఆఫీసు (పి), అవుటర్ హార్బర్ ప్రాజెక్టు, విశాఖపట్నంపోర్టుట్రస్టు, విశాఖపట్నం (ఆం.ప్ర) నుండి పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదును సైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ (అర్క. ఇ. సెక్షన్), విశాఖపట్నం పోర్టుట్రస్టు, విశాఖపట్నం—1 వారికి పని లోపలోనైనను చెల్లించి, క్యాషీదీనును టెండరు ఫారముల కొరకు చీఫ్ ఇంజినీర్ (పి) వారికి పెట్టుకున్న అభ్యర్థనకు జతపర్చవలెను. ఇందులో బాటు తమ పూర్వానుభవమును కూడా తెలియపర్చవలెను. పోస్టు ద్వారా టెండరు డాక్యుమెంట్లు కావలసిన వారు సెట్టు ఒకటికి రు. 5—00 అదనంగా చెల్లించవలెను.

టెండరు డాక్యుమెంట్లకు మరియు పోర్టులో ఛార్జీల నిమిత్తము చెల్లించిన డబ్బు యెట్టి పరిస్థితులలో తిరిగి యివ్వబడదు.

చీఫ్ ఇంజినీర్ (పి) అత్యుచ్చ హార్బర్, ప్రాజెక్టు, విశాఖపట్నం పోర్టుట్రస్టు, విశాఖపట్నంవారు టెండర్లు స్వీకరించుటకు వారి తేదీ19.3.74 సా. 3 గంటలు. టెండర్లను అదే రోజు ఆదేశ్థలంలో సా. 3—05 గంటలకు ప్రాజెక్టు టెండరు కమిటీచే హాజరైన టెండరర్ల సమక్షంలో తెరచెదరు. ఏ కారణమూ వివరించకుండా ఏ టెండరునైనను నిరాకరించుటకు చీఫ్ ఇంజినీర్ (పి) వారు హక్కు కలిగి యున్నారు. మరియు తక్కువ మొత్తమునకు వచ్చిన టెండరును అంగీకరించవలసినదే నియమమునకు వారు బద్ధులు కారు. టెండరు ఫారము కొరకు పంపే అభ్యర్థనలతో, టెండరర్లు లోగడ వారు నిర్వహించిన పనుల వివరములను పేర్కొనవలెను.

చీఫ్ ఇంజినీర్ (పి)

కలెక్టరు కార్యాలయము, విశాఖపట్నం

సి. నెం 98/74 B, తేది 28.2.74

వేలం నోటీసు

విశాఖపట్నం ఉక్కుప్రాజెక్టు స్వాధీనకుగాను స్వాధీనము చేసికొనబడిన భూములందలి యీ క్రింద వివరించినవెట్టు తేది30—3—1974 ఉ. 11 గంటలకు బాలచెరువు, విశాఖపట్నం తాలూకా మరియు జిల్లాయందుగల ఎన్యూటీ నూపరింటెండెంటు ఆఫ్ సాల్ట్, బాలచెరువు వారిఆఫీసునందు బహిరంగ వేలముద్వారా విక్రయింపబడును. ఈ వేలము ఒక కమిటీవారిచే జరుపబడును. పాటలోపాల్గొనదలచినవారు యీ కమిటీవారి యెదుట ఎర్నెస్టు సొమ్ము క్రింద రు. 100 జమ కట్టవలెను. జయము పొందిన పాటదారు, వేలము ముగిసిన తరువాత పాట మొత్తములో 25 % ను, విశాఖపట్నం కలెక్టరు వారికి చెల్లించబడుటకు గా పొందిన డిమాండ్ డ్రాఫ్ట్ మూలముగా డిపాజిట్ చేయవలెను. మిగిలిన 75 % పాట సొమ్మును డిస్ట్రిక్టు రెవెన్యూ ఆఫీసరు, విశాఖపట్నం వారి నుండి ఆమోదపు అధికారం పుత్రులు రాగానే చెల్లించి, అటుపైన అప్పుట గల చెట్లను తీసికొనవలెను.

చెట్లు వివరములు :

కొబ్బరి చెట్లు	187
తాటిచెట్లు	27517
ఈత చెట్లు	635
ఇతర చెట్లు	878
నాక్‌చెట్లు తోపు యు. 120	57

కలెక్టర్,
విశాఖపట్నం.

విశాఖపట్నం పోర్టుట్రస్టు

టెండర్ నోటీసు

"కాన్వెంటు జంక్షన్ నుండి లెవెల్ క్రాసింగ్ తూర్పువరకు (అదనా) కొబ్బరితోట వరకు పాత రోడ్డు జంక్షన్ వరకు: వాల్తేరు స్టేషన్ రోడ్డు యెడమవైపు వెడల్పుచేయు" పనికి అనుభవముగల కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ: రు. 59,576 నమర. టెండరు చీఫ్ ఇంజినీర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు వారిచే 19.3.74 తేది మ. 3 గం. వరకు అందుకోబడును. అదేరోజు మ. 3—05 గంటలకు తరువాత టెండరు కమిటీ వారిచే హాజరైయున్నట్టి టెండరర్ల సమక్షమున వారు టెండర్లు తెరువబడును.

2. టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పని చేయు ఏ దినమునందైనను లోపాంగా టెండరు సెట్టు ఒకటికి రు.10 —(పది రూపాయలు మాత్రం) వంతున సైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టుట్రస్టు (రెవెన్యూ సెక్షన్) వారికి చెల్లించవలెను. సైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసరునుండి పొందిన క్యాష్ రశీదును టెండరు ఫారములు వగైరా కొరకు పంపు దరఖాస్తులోపాటు జతపరచి చీఫ్ ఇంజినీరు, విశాఖపట్టణం పోర్టుట్రస్టు వారికి దాఖలు చేయవలెను. దరఖాస్తునందు స్పష్టంగా (1) డబ్బు డిపాజిట్టు చేసియున్న వనిపేరు (2) టెండరు పెట్టదలచిన కంట్రాక్టరు పేరు (3) కంట్రాక్టరు అడ్రసు వ్రాయవలెను.

3. టెండరు ఫారముల ఖరీదును పని యార్థరు ద్వారా పంపువారు తమకు ఏ పని యొక్క టెండరు ఫారములు కావలసినదియు స్పష్టంగా ఎం. ఒ. కూపనులో తెలుపవలెను. అట్లు చేయకున్నచో టెండరు ఫారములు పంపబడక పోవచ్చును. అందుకై పోర్టుట్రస్టు యెట్టి బాధ్యత వహించదు.

4. టెండర్లు తెరుచుటకు నిర్ణయించిన తేదీనాడు టెండరు పేపర్లు జారీచేయబడవు.

5. టెండరుదార్లు గడిచిన మూడుసంవత్సరాలలోగా ఇటువంటి పనులను రు.60,000/ విలువకు తక్కువలేకుండా చేసియున్నట్లు తగిన ఋజువును చూపవలెను. టెండరు ఫారము కొరకు పంపు దరఖాస్తులోపాటు యిట్టి దాఖలాలు జతపర్చియుండవలెను. అట్లు జతపరచని పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు. మరియు పంపబడిన డబ్బు కూడా వాపసు చేయబడదు.

6. పైన వివరించిన నిబంధనలు పూర్తిగా టిస్సి యే కారణము తెలుపకయే యే పార్టీకిగాని, టెండరు ఫారములు జారీచేయక నిలుపుదల చేయు అధికారమును చీఫ్ ఇంజినీరు రిజర్వు చేసికొని యున్నారు.

చీఫ్ ఇంజినీరు.



రావణకేర బట్టలు

Pushpanjali వాష్-ఎన్-వేర్ డైడ్ కేంబ్రిక్ వాయిల్స్
Arthi వాష్-ఎన్-వేర్ 2 x 2 వాయిల్స్
Lavanya వాష్-ఎన్-వేర్ 2 x 2 కేంబ్రిక్
Sharmila ఉడి పుల్ వాయిల్స్

ది రావణకోట కాటన్‌మిల్స్ లిమిటెడ్–
"సాంప్రదాయముగా సమకాలిక సౌందర్యమును సమకూర్చుచును!

Thomas/DCM/93 Tel

పన్ను చెల్లింపుదారులారా!
మీకు
డిమాండ్ నోటీస్
అందిందా?

ఆదాయం పన్ను, సంపదపన్ను, బహుమతి పన్ను చటాల కింద అడ్వాన్సు పన్నుగాక మీరు చెల్లించవలసినటు డిమాండు నోటీసులో నిర్దేశించిన ఎంత మొత్తమయినా నోటీసు ఇచ్చిన 15 రోజుల లోగా చెల్లించాలి పన్ను విధించిన ఆఫీసర్ కొన్ని పరిస్థితుల్లో ఈ చెల్లింపుకు ఇంకా తక్కువ వ్యవధిని అనుమతించవచ్చు

ఏ కారణం చేతనయినా నిర్దేశించిన కాలంలో ఈ మొత్తాన్ని చెల్లించక పోయినట్లయితే పన్ను చెల్లింపుకు గడువు పొడిగించవలసిందని గానీ, లేదా వాయిదాలలో ఆ మొత్తాన్ని చెల్లించేందుకు అనుమతించవలసిందని గానీ కోరుతూ డిమాండు నోటీసులో చెప్పినట్లు ఆఖరు తేదీలోగా మీ పన్ను అంచనా కట్టే అధికారికి దరఖాస్తు పెట్టుకోండి.

డిమాండు నోటీసులో నిర్దేశించిన మొత్తాన్ని అందులో నిర్దేశించిన గడువుకు లేదా పన్ను అంచనా కట్టే అధికారి పొడిగించిన గడువులోగా చెల్లించనివారు డిఫాల్టుచేసినట్టవుతుంది డిమాండు నోటీసులోని మొత్తాన్ని వాయిదాల్లో చెల్లించేందుకు మీకు అనుమతి అభించి, ఏ వాయిదాయినా మీరు చెల్లించకపోయినట్లయితే మీరు అప్పుడు చెల్లించవలసిన మొత్తమంతటి విషయంలో డిఫాల్టు చేసినట్టు పెంటచే పరిగణిస్తారు.

గడువులోగా డిఫాల్టు జరిగినప్పుడు, చెల్లించవలసిన తేదీనుండి నిజంగా చెల్లింపు జరిగిన రోజు వరకు పాలుపు 12 వంతున వడ్డీ లెక్కగడతారు అపీలువల్ల డిమాండు తగ్గించటం మొదలగునవి జరిగినప్పుడు వడ్డీ కూడా దానికి అనుగుణంగా తగ్గుతుంది.

విధించిన పన్నుకు అనుమతిగా మీరు అపీలు దాఖలు చేసుకుని ఉన్నట్టయితే, మీ పన్ను విధించే అధికారి మీకు విధించే షరతులకు లోబడి, ఆ అపీలు మీద నిర్ణయం వెలువడే వరకు మీరు డిఫాల్టు చేసినట్టు పరిగణింపకపోవచ్చు.

ఒక విదేశంలోని చట్టాల ననుసరించి మీరు అక్కడ ఉన్న ఆదాయం లేదా ఆస్తికి పన్ను విధించి ఉండి ఆ ఆదాయాన్ని లేదా ఆస్తిని అంతా గానీ కొంతవరకు గానీ భారత దేశంలోకి మీరు తెచ్చే వీలులేనప్పుడు, అటువంటి నిర్బంధాలు కొనసాగినంత కాలం, భారత దేశంలోకి మీరు తీసుకురాలేక పోయిన ఆస్తి లేదా ఆదాయానికి విధించిన పన్ను విషయంలో మీరు డిఫాల్టు చేసినట్టు పరిగణింపబడరు.

బకాయిలు సకాలంలో చెలించి మీరు హాయిగా ఉండవచ్చు. దానివల్ల వడీ చెలించటం, ఇతర శిక్షలకు మీరు గురికానవసరం లేదు.

మీకు సహాయం అవసరమయితే మీ పన్ను అంచనా కట్టే అధికారిని లేదా ఆదాయం పన్ను శాఖలో ప్రజా సంబంధాల అధికారిని మీరు సంప్రదించవచ్చు.

జారీ చేసినవారు,
ది డైరెక్టరేట్ ఆఫ్ ఇన్స్పెక్షన్,
(రిసర్చి, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్స్)
6 వ అంతస్తు, మయూర్ భవన్, కనాట్ సర్కస్, న్యూఢిల్లీ.

davp 73/541

డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టయిజింగ్ & విజువల్ పబ్లిసిటీ
మద్రాసులోని తమ టైప్ సెట్టింగ్ యూనిట్‌కు
ఈ క్రింది సిబ్బందిని కోరుతున్నారు.

1. ప్రూఫ్ రీడరు— 2 (ఒకటి షెడ్యూలు తెగలకు కేటాయించబడినది) జీతం రు. 150—240 మరియు సాధారణ అలవెన్సులు. అర్హతలు. ముఖ్యమైనవి (1) మెట్రిక్యులేషన్ లేక సమాన అర్హత. (2) దక్షిణ భారత భాషలు రెండింటిలో మంచి ప్రవేశము. (3) ఒక ప్రఖ్యాత ప్రింటింగ్ ప్రెస్సందు ప్రూఫ్ రీడరుగా కనీసం రెండు సంవత్సరముల అనుభవము. (4) దక్షిణ భారతభాషలు కనీసం 2 లో అచ్చతింగా ప్రూఫులు దిద్దగల పేర్పు కోరతగినది: ఇంగ్లీషులో ప్రూఫులు దిద్దగలిగి ఉండవలెను. వయస్సు— 35 సం. లు లోపు.

2. కంపోజిటరు—2 (ఒకటి షెడ్యూలు కులమునకు కేటాయించబడినది). జీతం: రు. 150—205 మరియు సాధారణ అలవెన్సులు. అర్హతలు: ముఖ్యమైనవి: (1) మెట్రిక్యులేషన్ లేక సమాన అర్హత (2) దక్షిణ భారత భాషలు కనీసం రెండింటిలో మంచి ప్రవేశము. (3) ఒక ప్రఖ్యాత ప్రింటింగ్ ప్రెస్సందు కంపోజిటరుగా కనీసము రెండు సంవత్సరముల అనుభవము. (4) దక్షిణ భారత భాషలు కనీసం రెండింటిలో కంపోజుచేయుగల పేర్పు. కోరతగినవి: ఇంగ్లీషు మరియు హిందీ, కంపోజు చేయుగలిగి ఉండుట. వయస్సు— 35 సంవత్సరముల లోపు.

3. కాపీ హోల్డరు— 2 (ఒకటి షెడ్యూలు తెగలకు కేటాయించబడినది) జీతం : రు. 110—180. మరియు సాధారణ అలవెన్సులు. అర్హతలు: ముఖ్యమైనవి :(1) మెట్రిక్యులేషన్ లేక సమాన అర్హత (2) దక్షిణ భారత భాషలు కనీసం రెండింటిలో మంచి ప్రవేశము. (3) ఒక ప్రఖ్యాత ప్రింటింగు ప్రెస్సందు ప్రూఫు రీడరు/కాపీహోల్డరుగా కనీసం రెండు సంవత్సరముల అనుభవం. వయసు: 30 సంవత్సరముల లోపు.

షెడ్యూలు / కులములు తెగలకు నిబంధనల పొరక. 5 సంవత్సరములు గరిష్ట వయోపరిమితి సడలించబడును. వీరు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల సర్వీసులో లేనప్పుడు నిబంధనల మేరకు ఇంటర్వ్యూ పిలిచినప్పుడు టి. ఏ. చెల్లించబడును. తాత్కాలిక ఉద్యోగములో ప్రమత్తరం తాత్కాలికపద్ధతిలో నియమించబడుదురు.

సాధారణ కాగితముపై పేరు, చిరునామా, అర్హతలు, అనుభవము, వయస్సు వగయిరా వివరములు వ్రాసి దరఖాస్తులు ఆసిస్టెంటు డైరక్టర్ మేనేజరు, రీజినల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, శాస్త్రిభవన్, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాకు నెం. F 35, హడోస్ రోడ్, మదరాసు—6 వారికి 12—3—1974 తేదీలోగా అందునట్లు పంపవలెను.

davp 571 (78) 73.

మెండరు నోటీసు

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా పొన్నూరు గ్రామములో వేంచేసియున్న శ్రీకాశీవిశ్వేశ్వరస్వామివారి తాలూకు తూర్పుగా పుదహరించిన గుడి కట్టుబడి పని చేయుటకు తేది 25—3—1974 న సాయంకాలము గం. 4—00 వరకు సీలు చేసిన టెండర్లు కార్యనిర్వాహణాధికారిచే తీసుకొనబడి అదే రోజున సాయంకాలము గం. 5—00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూలు రు. 12.00 చెల్లించి పొందవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పని: శ్రీ విశాలాక్షి అమ్మవారి దేవాలయ నిర్మాణము.

ఎస్టిమేటు మొత్తం రు.36,160—00లు.
దరావత్తు రు. 500—00

ఇట్లు,
ఆర్.వి.ఎస్. భానుభూపాల్,
వంశపారంపర్య ధర్మకర్త.

ఇండియన్ కేబుల్ ఇండస్ట్రీస్ (పూనా)
ఇప్పుడు
ఫినోలెక్స్ కేబుల్స్ లిమిటెడ్

Finolex
Finolex Cables Limited
REGD OFFICE : 26/27 BOMBAY-POONA ROAD, PIMPRI, POONA-18.

ADVERTS-FCL-62

ఫోలితియాన్ కాంబి

ప్రత్తిపై వచ్చే అన్ని చీడ పురుగులను ముఖ్యంగా ప్రత్తి కాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టే, తక్కువ విషప్రమాణం గల కీటకనాశని.

- మిగిలిన స్ప్రేయర్లతో వల్లుబడు పిచ్చినది.
- ప్రత్తికాయను తొలిచే పురుగును, ప్రత్తిపై వచ్చేకారడి పురుగును చెందనే అరికట్టుటయే కాక, ఎక్కువ కాలం నిలిచి పనిచేస్తుంది.
- ఎర్రతెగులును రానీయదు.

పోలితియాన్ కాంబిలో ప్రత్తిపై వాడే చెందు శక్తి వంతమైన క్రిమినాశక మందులు—

పోలితియాన్ (పెనిట్రాతియన్), డి.డి.టి.లు కంపు. అందుచేతనే 'కాంబిప్రోడక్టు'కు వుండే విశిష్టగుణము లన్నీ దీనికి వున్నాయి.

బాయర్ నాణ్యతగల పేరుగల క్రిమినాశకములు

4/492 (763)

రేపే విడుదల!

ఉదయం ఆటతో

ఈ దిగువ కేంద్రములలో

శ్రీకాకుళం ...	సీతారామా టాకీస్
విజయనగరం ...	న్యూ పూర్ణా థియేటర్
విశాఖపట్టణం...	దశపల్లా చిత్రాలయ
విశాఖపట్టణం...	జ్యోతి టాకీస్
అనకాపల్లి	...సత్యనారాయణపిక్చర్ పాలెస్
కాకినాడ	...సినిమా మెజిస్టిక్ లిమిటెడ్
కాకినాడ	... క్రౌన్ టాకీస్
రాజమండ్రి	... అప్సరా థియేటర్
రాజమండ్రి	... అశోక్ థియేటర్
అమలాపురం	... శ్రీనివాస మహల్
భీమవరం	... మారుతి టాకీస్
ఏలూరు	... పాండురంగ పిక్చర్ పాలెస్
గుడివాడ	... గౌరీశంకర్ టాకీస్
మచిలీపట్టణం...	శ్రీ లక్ష్మి టాకీస్
విజయవాడ	...ఊర్వశి 70ఎం.ఎం(ఎ.సి)
విజయవాడ	... శేష్‌మహల్ (ఎ.సి)
గుంటూరు	... శేష్‌మహల్
గుంటూరు	... అలంకార్ థియేటర్
తెనాలి	... గైటీ థియేటర్
చీరాల	... ప్రసాద్ థియేటర్
ఒంగోలు	... శ్రీనివాస డీలక్స్
ఒంగోలు	... శ్రీదేవి ఏ.సి. థియేటర్
నెల్లూరు	... విజయా మహల్
తణుకు	... రాయల్ టాకీస్
నిడదవోలు	... వీరభద్ర టాకీస్
పార్వతీపురం	... వెంకటేశ్వర కళామందిర్
ఉయ్యూరు	... వెంకటేశ్వర టాకీస్
హైద్రాబాద్	... సంగం (ఎ.సి.)
హైద్రాబాద్	... మీరా (ఎయిర్‌కూల్డు)
సికింద్రాబాద్	... అంజలీ సినిమా
వరంగల్	... లక్ష్మి టాకీస్
ఖమ్మంమెట్	... శ్రీనివాస మహల్
నిజామాబాద్	... రమేష్ థియేటర్
తిరుపతి	... రామరాజ్ టాకీస్
కర్నూలు	... శ్రీరాం (70 ఎం.ఎం)
అనంతపూర్	... శాంతి థియేటర్
కడప	... అప్సర థియేటర్
చిత్తూరు	... శ్రీనివాస మహల్

బినికిడి సమస్యా

మా శ్రవణసాధన సలహాదారుని సంప్రదించండి. ఉచితంగా సలహా ఇవ్వగలరు. మరియు వారు మీకు నవీన కొత్త ఆర్కి—టిక్స్ (బాడీస్టైల్) హియరింగ్ సాధనముల ప్రదర్శన కూడా ఉచితంగా చూపించి, మీ చెవుడుకు తగిన సాధనము నిర్ణయించెదరు. పలు రకములైన హియరింగ్ సాధనములు కూడా లభించును.

మీకు కావలసిన హియరింగ్ సాధనమునకు దిరిద్వారా మీ ఆర్డరు పంపండి.

సంప్రదించు వేళలు : ఉ॥ 9 నుండి 11॥ | వరకు.
మ॥ 2 నుండి సా॥ 6 వరకు.

మరుసటి పడమటి దినమున : మ॥ | గం. వరకు మాత్రమే.

గుంటూరు :	ఉడిపి శ్రీకృష్ణ భవన్, రైల్ రోడ్.	మార్చి	8, 9, 10
విజయవాడ :	వెల్‌కం హోటల్, గాంధీనగర్.	మార్చి	11, 12
మచిలీపట్నం:	ఇంద్రభవన్, బస్‌స్టాండ్ ఎదుట.	మార్చి	13 (సా. 6 గం. వరకు)
భీమవరం :	శంకర్ కేఫ్, తాలూకా ఆఫీసు ఎదుట.	మార్చి	14, 15
రాజమండ్రి	గాంధివిహార్, మెయిన్ రోడ్.	మార్చి	16, 17
కాకినాడ:	ద్వారకా లంచ్ హోమ్, రాజారావుమోహన్‌రావు రోడ్.	మార్చి	18, 19

HEARING AID CENTRE,
Post Box No. 9122 Bombay-400025.
Branch: 13/2, Sivagnanam Road, Pond Bazaar, T. Nagar, Madras-600017



ప్రకటన

శ్రీమతి యుద్ధనపూడి సులోచనరాణి, బి.ఎ., ఆంధ్రపత్రిక వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించబడిన 'తపస్సు కలిసి' నవలను అల్పకాలికముగనే చిత్రీకరించేందుకు సర్వహక్కులను మేము సంపాదించుకున్నాము. ఈ నవలలోని సన్నివేశములు పూర్తిగాగాని, కొంతగాని యెవరైనా యే భాషలోనైనా చిత్రీకరించినచో ప్రదర్శనమే యైయుండు, మేమురిమినలేనే నష్టకు బాధ్యులు కాగలరని అందరికీ తెలియ చేయుచున్నారు.

తేది 5—3—1974
హైదరాబాద్.

శ్రీ సాంధీ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్.
హైదరాబాద్

చీరాల పాంతంలోని డయాబిటిస్ (చక్కెర వ్యాధి) రోగులకు మహదవకాశం — అన్నం, పంచదార నిషేధంలేదు

హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎం. ఖాది 6 మార్చి ఉ. 9 గంటల నుండి మార్చి 8 సా. 7 గంటల వరకు చీరాల కిరణ్ లాడ్జి (మున్సిపాలిటీ సెంటరు)లో క్యాంపు చేస్తారు. వంశపారంపర్య పద్ధతిని మహాద్భుత విధానముతో రోగగ్రస్తులకు నూతన జీవితమును పొందండి. చీరాల తరువాత ప్రోగ్రాము.

బాపట్ల: 9 నుండి 11వరకు శ్రీ గణేష్ భవన్, కార్ స్ట్రీట్.
గుంటూరు : 12 నుండి రామలాడ్జి, మెయిన్ రోడ్.
ఆదివారంతోటే సంప్రదించు వేళలు :
ఉ. 9 నుండి మ.1 గంటవరకు, సా. 4నుండి 7వరకు.— ఎం.ఎస్. పాషా, మేనేజరు.

తెల్లని బట్టలు నీరకాయ పట్టుతున్నయ్యా?

నీరకాయ రంగును అలా ఒలిచేసే పౌడరు కొత్త రిన్సో

సబ్బు వాడుతూ వుండటం వల్ల మీ తెల్లని బట్టలు నీరకాయరంగు కావటం గమనించారా? అలాటి వాటిని తొలగించేది రిన్సో: డిటర్జంట్—ఉతుకు—విధానంలో రిన్సో ప్రతిభావంతమైన ప్రగతి సాధనం. అక్షరాలా మిరుమిట్లు గొలిపేలా తెల్లగా చేస్తుంది అది. అతి సరసమైన ధరకు అమూల్యమైన నాణ్యత.

మిరు మిట్లు గొలిపే తెల్లని ఉతుకు కోసం రిన్సో

హిందుస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-RINSO.1-140 TL

9 వ్వారం

శ్రీవిఠల్ ప్రొడక్షన్స్ వారి

ఏలెటూరి చిన్నోడు

నిర్మాత-దర్శకుడు
బి.విఠల ఆచార్య

కోడైరెక్టర్
యస్.డి.లాల్

ఆంధ్ర: వైజాగ్ నీడెడ్ మైసూరు
VIJAYA విజయాకంబైన్స్, శ్రీతిరకరామ, శ్రీబలరాంపిక్చర్స్, నటేశ్ ఫిలింఎక్స్ఛేంజ్

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా

విరేచనముతో చికిత్సను పొందండి. శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? ఆమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన వంధ్యీకరణకు దారి తీసి—శస్త్రచికిత్స తప్పనిసరి అౌతుంది. సకాలంలో హెడన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన ఆర్కను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడన్‌సా శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది—విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడన్‌సాలో ఉండే ఆమోఘమైన మందులు సామర్థ్యంగా గుదాన్ని కలిగించి రక్త శంకలను ముకుళింపజేసి ఆరోగ్యకరమైన టిస్యూ కణజాల వ్యవస్థకి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకలకు సకాలంలో హెడన్‌సా చికిత్స చేసుకుంటే ముందు శస్త్రచికిత్స అవసర ముండదు!

హెడన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75226.

మీకు స్వాదము ప్రధానమైతే దాన్నే పొందండి ప్లేయర్స్ నేవీ బ్లూ యందు



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన ఉత్పత్తి

NBC-1/73 TEL